17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 01 జూలై 2024 | పేజీలు 8

# పింఛన్ దారులలో ఆనందం

## పింఛన్ దారులకు నేడు పండుగ రోజు

ఈ పండుగలో మనమంతా భాగస్వాములం అవుదాం

కూటమి పార్టీల నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

ఆరు మండలాల్లో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్న పరిటాల సునీత



**అనంతపురం, మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో 65లక్షలకు మందికి పైగా పింఛన్ దారులకు నేడు పండుగ రోజు అని..ఆ పండుగలో ప్రతి ఒక్కరం పాల్గొందామని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఒక్కో పింఛన్ దారుడు 7వేల రూపాయలు ఒక్కసారి అందుకోబోతున్నారన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు వలనే సాధ్యమైందన్నారు. ఆయన ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ వెయ్యి రూపాయలు పెంచడంతో పాటు ఏప్రిల్ నుంచి మూడు నెలల సొమ్ము కలిపి ఒకేసారి

02

# నిత్య "కళ్యాణి కనక" వైభోగం!!




## ప్రైవేట్ ఉపాధి ఏజెన్సీలతో నెలవారీ మామూళ్లు

కాలక్షేపంగా విధులు అనునిత్యం కాసులే

అయ్యా జిల్లా కలెక్టర్ అటువైపు కాస్త చూడండి

పాతికేళ్లుగా ఒకే చోట పాతుకుపోయి..

లెక్కకు మించిన ఆస్తులతో నిఘా సంస్థలకు ముసుగు

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
అమ్మో ఈ అధికారిణి జిల్లాలో పాతికేళ్లకు పైబడి పాతుకుపోయింది. ఆ శాఖలో పై ఆదాయం ఏమీ లేదని కొందరి అభిప్రాయం. అయితే లోతుగా నిశిత పరిశీలన చేస్తే.. తోడే కొద్ది అక్రమాలు, అవినీతి ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి...

**అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం మేరకు...**

నెలవారీ మామూళ్లు, అప్పుడప్పుడు పట్టు వస్త్రాలు, ఆ చేయకూడని పనులు చేస్తే రూ.లక్షల్లో వచ్చి పడే మొత్తాలు ఇంకేముంది నిత్య కళ్యాణి కనక వైభోగమే అన్నట్లుగా ఆ శాఖలో ఆ అధికారిణి తీరు తయారయ్యిందని సొంత శాఖ ఉద్యోగులే పలువురు చర్చించుకుంటున్నారు. అవకాశమున్న ప్రతి వనరును ఆదాయంగా మార్చుకోవడంలో ఈమెకు ఎవరూ సాటి లేరట. గతంలో అప్పుడప్పుడు ప్రైవేట్ ఏజెన్సీల మాటునా ఉద్యోగాల భర్తీ అంటూ కలరింగ్ ఇస్తూనే మరోవైపు ఆయా ప్రైవేట్ ఏజెన్సీలతో లోపాయి కారి ఒప్పందం చేసుకొని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ అధికారిణి అవినీతి చాలానే ఉంది.

మిగతా 04 ››

# ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత

## పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, మేజర్ న్యూస్ :**
జూలై 1వ తేదీన సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు అందజేయబోతున్నామని, ఇందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీపై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల పెన్షన్ తో పాటు ఏప్రిల్ నుంచి 11 రకాల పెన్షన్లకు సంబంధించిన మూడు నెలల అరియర్స్ కూడా ఇవ్వబోతున్నామన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్లు పెంపకం కూడా చేయడం వల్ల పెంచిన అమౌంట్ ని ఇవ్వబోతున్నామని తెలిపారు. 11 కేటగిరీల వాళ్లకు పెన్షన్ ల మొత్తాన్ని 3,000 రూపాయల నుంచి 4,000 రూపాయలకు చేయడం, పూర్తిగా వికలాంగులకు 5,000 రూపాయలు నుంచి 15,000 రూపాయలకు పెంచడం జరిగిందని,

మిగతా 02 ››

# పెద్దాసుపత్రిలో దొంగల హల్ చల్!!

నిత్యం పర్యవేక్షణ ఉన్నా... ఆగని దొంగతనాలు

వ్యవహారానికి సూత్రధారులు ఎవరు

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రితో పాటు మెడికల్ కళాశాలపై కూడా కన్నేసిన దొంగలు
- టీవీ సంగతి దేవుడికి ఎరుక






**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి.. వీటిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పుష్కలమైన సెక్యూరిటీ సిబ్బంది వందల సంఖ్యలో ఉన్నారు. వీరికి మార్చిలో ఏకంగా రూ. 24.50 లక్షల బిల్లును కూడా చేశారు. ఇదంతా బాగానే ఉంది. కానీ అసలు తిరకాసు ఇక్కడే ఉంది. వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిత్యం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని 24 గంటల పాటు పర్యవేక్షిస్తుంటారు.**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
కానీ రోజుకు ఒక ద్విచక్ర వాహనం, గంటకు ఒక సెల్ ఫోన్, నిత్యం చోరీలకు నిలయంగా ఇక్కడి వ్యవహారం మారింది. ఇంతగా పర్యవేక్షణ ఉన్నా ఇంత యథేచ్ఛగా చోరీలు జరుగుతున్నా ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ వారిని పసిగట్టక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

03 పేజీలో

### సీసీ కెమెరాల పర్యవేక్షణ

24 గంటల పాటు సెక్యూరిటీ సిబ్బంది అత్యంత పకడ్బందీగా ఉండే సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉన్నప్పటికీ దొంగలు ఆయా ప్రాంతాలలో తొడ కొట్టి సవాలు విసురుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఎవరు అనేది



అవినీతి, అక్రమాలకు పాల్పడినా

# చర్యలు శూన్యం...

## పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

### విచారణ పేరుతో జాప్యం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోరు.. ఇది ఆ శాఖ పై ఉన్న ప్రత్యేక నమ్మకం. సూర్య దినపత్రిక తన విశ్వసనీయ సమాచారంతో అనుమతుల మాటున వ్యాపారం అంటూ కథనాన్ని గత నెలలో ప్రచురించింది. దీనికి సంబంధించి నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏకంగా ఓ ప్రధాన అధికారి సూత్రధారిగా మారి ఆయనకు సహాయకులుగా అదే అధికారి పర్యవేక్షణలో విధులు నిర్వహించే పరుగు సేవల సిబ్బంది తమ విధుల నిబంధనలను పూర్తిగా విస్మరించి ఏకంగా ఆయనతో కలిసి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తనిఖీ కోసం వెళ్లి తీవ్ర దుమారం రేపారు. అనంతరం ఈ అంశానికి సంబంధించి అప్పటి జిల్లా కలెక్టర్కు స్పందన

మిగతా 03 ››

# పింఛన్ దారులలో ఆనందం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇస్తున్నామన్నారు. అందుకే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకుడు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులంతా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరోవైపు సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పరిటాల సునీత నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పాల్గొననున్నారు. ఉదయం 6గంటలకు ఆత్మకూరు మండలకేంద్రంలో ఆ తర్వాత అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో, అక్కడి నుంచి రాప్తాడు మండల కేంద్రంలో అనంతరం కనగానపల్లి మండలం మామిళ్లపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో, రామగిరి మండల కేంద్రాల్లో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## చెట్లు నాటితే క్షేమం.. బహుజన యువసేన చంద్ర చర్ల హరి

### బళ్లారి బైపాస్ టెన్నిస్ అకాడమీలో మొక్కలు నాటిన వైనం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : చెట్లు నాటితే క్షేమం.. చెట్లు నరికితే క్షేమం అని బహుజన యువజన చంద్రా చర్ల హరి అన్నారు. ఆదివారం బహుజన యువసేన చంద్ర చర్ల హరి, విసి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ వాల్మీకి చౌడప్ప, టెన్నిస్ అకాడమీ కోచ్ హరి కిషోర్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేసి, వాటిని నాటించారు. టెన్నిస్ ఆటలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ తో ప్రోత్సాహన్ని అందించారు. ఈ సందర్భంగా చంద్ర చర్ల హరి మాట్లాడుతూ.. టెన్నిస్ అకాడమీ పిల్లలతో అకాడమీ చుట్టూ దాదాపు 100 మొక్కలు నాటించి పిల్లలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించామన్నారు. తల్లి లాంటి ప్రకృతిని రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని సూచించారు. విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ.. క్రీడల పై ఆసక్తి పెంపొందించు కోవాలన్నారు. అనంతపురంలో ఉన్న తల్లిదండ్రులు ఈ అకాడమీ సందర్శించి టెన్నిస్ అకాడమీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని చంద్ర చర్ల హరి సూచించారు. కార్యక్రమంలో వాల్మీకి ప్రసాద్, సంఘ సేవకురాలు చాముండేశ్వరి, స్వామి కణంపల్లి రమేష్, కణంపల్లి శంకర్, హ్యూమన్ రైట్స్ హరి, శశి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ పై మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభల నిర్వహణ

### ఎంపీడీవో సి వి కొండయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామసభ అనంతరం సచివాలయ సిబ్బంది అందరూ కూడా వారికి కేటాయించబడిన పెన్షనర్ యొక్క గృహములు ఎక్కడ ఉన్నది. చూసుకొని ఆయా పెన్షనర్లకు రేపు ఒకటవ తేదీన ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంచబడునని తెలియజేసినారు. ఎంపీడీవో సి వి కొండయ్య విడపనకల్ గ్రామసభ. అనంతరం విడపనకల్ సచివాలయములకు సంబంధించి పెన్షన్ డిసబర్స్మెంట్ సిబ్బందితో వారి మొబైల్ నందు పెన్షన్ ఆప్ మరియు బయోమెట్రిక్ మరియు ఫేషియల్ రికగ్నేషన్ యాప్ డౌన్లోడ్ చేసుకున్నది లేనిది పరిశీలించినారు. రేపు ఉదయం అనగా జూలై నెల ఒకటవ తారీఖు న ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ కొరకు అన్ని రకాల చర్యలు తీసుకొని పెన్షన్ అధికారులను సంసిద్ధ పరచడమైనది.

## నేడే పెంచిన పెన్షన్లు, నిత్యావసరాల సరుకులు పంపిణీ: తహశీల్దార్ హరినాథ్ రావు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కొత్త ప్రభుత్వంలో పెంచిన పెన్షన్లు మరియు నిత్యావసర సరుకులు(పిడిఎస్) సోమవారం ఉదయం నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దార్ హరినాథ్ రావు తెలిపారు అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం నుంచి కొత్తగా పెంచిన పెన్షన్లను మండల వ్యాప్తంగా 5857 మంది లబ్ధిదారులకు గ్రామ సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా3,95,98,500 కోట్ల రూపాయలను లబ్ధిదారులకు ఇంటి వద్దకు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో బియ్యం కార్డు లబ్ధిదారులకు పౌరసరఫరాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు 2024 జూలై 1వ తేదీ ఉదయం నుంచి తెల్ల బియ్యం కార్డు లబ్ధిదారులకు పౌష్టికమైన బియ్యము, బియ్యము బదులు రాగులు మరియు జొన్నలు మూడు కేజీల వరకు ఎం డి యు లద్వారా ఇంటివద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని, పెన్షన్లు, నిత్యవసర సరుకులు సజావుగా సక్రమంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొని, పర్యవేక్షించడం జరుగుతుందని తహసిల్దార్ హరినాథ్ రావు తెలిపారు

# ఎంఈఓ-2 సమస్యలను పరిష్కరించండి...

- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ఎంఈఓ 2 సంగం వినతి..
- సానుకూలంగా స్పందించిన మంత్రి కేశవ్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న ఎంఈఓ-2 లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదివారము రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 సంఘం జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి మాట్లాడుతూ....గత సంవత్సరం కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా 679 మంది ఎంఈఓ- 2 లు విధులు నిర్వహిస్తున్నారన్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లా లో 63 మంది ఎంఈఓ- 2 లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. 2005 నుండి ఉమ్మడి సర్వీసు రూల్స్ లేకపోవడం వలన 95 శాతం విద్యావ్యవస్థలో పనిచేస్తున్న జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ కు చెందిన తమకు ఏలాంటి పదోన్నతులు లేకుండా రిటైర్డ్ కావలసిన పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్నారుగత సంవత్సరం జూన్ మాసంలో మమ్మల్ని గత ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు, జాబ్ చార్టు లేనటువంటి ఎంఈఓ- 2 లుగా రాష్ట్రవ్యాప్తంగా కన్వర్షన్ చేయడం జరిగిందన్నారు. ఎంఈఓ- 2 లుగా అకడమిక్ విషయాలు చూడటానికి మేము ఎంతో ఆశతో ఈ కన్వర్షన్ కి రావడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వము మాపై కక్షపూరితంగా వ్యవహరించి మా జాబ్ చార్ట్ అసంబద్ధంగా తయారు చేయడం జరిగిందన్నారు. నూతన ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందనే నమ్మకంతో పలు సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఎంఈఓ- 2 పేరును ఎంఈఓ అకాడమిక్ గా మార్చాలన్నారు.ఎంఈఓ 2 జాబ్ చార్ట్ ను సవరించాలాన్నారు.

మా సర్వీస్ మరియు ఇతర విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలోనికి తీసుకొని రావాలన్నారు. జిల్లా పరిషత్ మండల విద్యాశాఖ అధికారులకు అందని ద్రాక్షలా ఉన్నటువంటి ఉప విద్యాశాఖ అధికారి పోస్టును ప్రమోషన్ రూపంలో ఇప్పించాలన్నారు.

ఎంఈఓ-2 లకు ఎంఈఓ-1ల తో పాటు సమాన హెూదా, అధికారాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మేము ప్రభుత్వంతో మమేకమై పనిచేస్తామన్నారు. అన్యాయానికి గురైన తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలువురు ఎంఈఓ-2 లు పాల్గొన్నారు.

## తైక్వాండో జాతీయ రెఫరీగా మణీంద్ర



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా తైక్వాండో అసోసియేషన్ కు చెందిన జె. మనీంద్ర తైక్వాండో జాతీయ రెఫరీగా అర్హత సాధించడం జరిగిందని జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి గురుస్వామి తెలిపారు. ఈనెల 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన నేషనల్ రెఫరీ సెమినార్లో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన తైక్వాండో శిక్షకుడు మనీంద్రను అంతర్జాతీయ రెఫరీ నవీన్ చంద్ర, జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. గురుస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి శాంతరాజ్ సంఘ సభ్యులు, శిక్షకులు అభినందించారు.

## పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

▸▸ మొదటి పేజీ తరువాయి

పెంచిన అమౌంట్ ని జూలై 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు వారి చిరునామాలో ఉదయం 6 గంటల నుంచి అందుబాటులో ఉండాలని సూచించారు. సోమవారం ఒక్కరోజే 100 శాతం పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. జూలై ఒకటో తేదీన జిల్లాలో 2,89,508 మంది లబ్ధిదారులకు 197.44 కోట్ల రూపాయలను అందజేస్తున్నామన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను క్లస్టర్ మ్యాపింగ్ చేయడం జరిగిందని, 50 ఇళ్లకు ఒకరిని మ్యాపింగ్ చేశామని తెలిపారు. శని, ఆదివారాల్లో గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఉద్యోగుల పరిచయాలు చేయించడం జరిగిందన్నారు. ఎవరెవరు ఉద్యోగులను తెలుసుకోలేదో వారు వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకోవాలన్నారు. సోమవారం ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందించడం జరుగుతుందని, ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు లబ్ధిదారులకు తెలిసి ఉండాలన్నారు. పెన్షన్ డబ్బులు, అక్నాలెడ్జ్మెంట్ (పెన్షన్ తీసుకున్నట్లు అక్నాలెడ్జ్మెంట్ పై సంతకం లేదా వేలిముద్ర వేయాల్సిన అవసరం ఉంది), రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ప్రింట్ చేసి లిఖితపూర్వకంగా ఉన్నటువంటిది అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజే పూర్తిగా పెన్షన్ల పంపిణీ అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ లో నగర శివారులోని నందమూరి నగర్ కు చెందిన అబ్దుల్లా (35) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు గమనించి మృతి చెందినది నగర శివారులోని నందమూరి నగర్కు చెందిన అబ్దుల్లాగా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. సంఘటనకు సంబంధించి పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వృద్ధులకు, వికలాంగులకు నేడు పండగ రోజు

విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన పెన్షన్ల పంపిణీ అవగాహన ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి ఆదేశానుసారం జరిగిన కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులు మరియు తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి హామీ మేరకు నారా చంద్రబాబునా యుడు, పవన్ కళ్యాణ్.. వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. అని వీటికి ఏప్రిల్ మే జూన్ 1000 రూపాయలు కలిపి రేపు జులై ఒకటవ తేదీన 7000 రూపాయలు పెంచడం. ఒక ఎన్డీఏ కూటమికి చెల్లుతుందని రేపు పెన్షన్ కార్యక్రమాన్ని పండుగల జరుపుకుందామని కార్యక్రమానికి వచ్చిన వికలాంగులకు వితంతువులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు. తెలుగుదేశం నాయకులు , గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ముత్యాలమ్మవ్వ.. చల్లగా చూడమ్మా

### ప్రత్యేక అలంకరణతో ముత్యాలమ్మవ్వ

### ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : గుంతకల్ జి. కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన ముత్యాలమ్మవ్వ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాలు కూడా పూలతో అలంకరించడంతో చూపరులను కనువిందు చేసింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానపూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులుఅమ్మవారిని దర్శించు కుని, పూజలు చేసిమొక్కుబడులు తీర్చుకున్నారు.ఆలయంలోపూజలు చేయాల్సిన భక్తులు ఆలయ ప్రధాన పూజారిగంగరాజు స్వామిని సంప్రదించవచ్చు.

# ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

## నగరంలోని శ్రీనివాస నగర్ లో ఘటన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీనివాస నగర్ లో నివాసముంటున్న పవిత్ర (19) అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం చోటు చసుకుంది. బళ్లారి ప్రాంతానికి చెందిన ఆమెకు గత ఏడాది ఆగస్టులో నగరానికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తితో వివాహమైంది. వివాహం అయినప్పటి నుంచి వేధింపులు అదనపు కట్నం కోసం చిత్రహింసలు పెట్టే వారంటూ వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణ వ్యక్తం చేశారు. దీంతో మనస్థాపం చెందిన ఆమె ఆదివారం ఉదయం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. తమ కుమార్తె మృతికి భర్త అత్తమామలు ఆడబిడ్డ కారణమంటూ వారు తీవ్రస్థాయిలో వారిపై మండిపడ్డారు. ఇష్టం వచ్చినట్లు చిత్రహింసలకు గురి చేయడంతో మనస్థాపం చెంది ఆమె మృతి చెందిందంటూ వారు ఆరోపించారు. వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేయమని వారు డిమాండ్ చేశారు. సంఘటనకు సంబంధించి మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించి త్రీటౌన్ సీఐ ధరణి కిషోర్ వారి కుటుంబ సభ్యులకు విచారణ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి తహసిల్దార్ విచారణ అనంతరం పోస్టుమార్టం నిర్వహించాల్సి ఉంది.

# రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతి పత్రం అందజేసిన సిఆర్ఎంటిలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల సీఆర్పీడబ్లుఏ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉరవ కొండ మండలం కౌకుంట్ల గ్రామంలో రాష్ట్రఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ ను కలసి సీఆర్ఎంటి సమస్యలపై వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రికి క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు,ఉద్యోగ భద్రత వంటి విషయాలను పూర్తిగా వివరించగా మీ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి మీకు తప్పక న్యాయం చేస్తామని హామి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు అంజనరాజు,వెంకటరమణ సీనియర్ నాయకులు శంకర నారాయణ, ఎర్రి స్వామి ప్రభాకర్, రమణ, భాస్కర్, శివ ప్రసాద్, నియోజవర్గం లోని మండలాల సిఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాసుపత్రిలో

# దొంగల హల్‌చల్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఆసుపత్రి పరిధిలో ప్రతిరోజు ఒక ద్విచక్ర వాహనం, చీకటి పడితే చాలు ప్రతి గంటకు ఒక సెల్ ఫోన్, నిత్యం ఏదో ఒక చోరీ ఇక్కడ పరిపాటిగా మారింది. ఇంత వ్యవహారం జరుగుతున్నా సెక్యూరిటీ సిబ్బంది కానీ ఇతరులు కానీ ఇప్పటివరకు ఎలాంటి దొంగలను పట్టించిన పాపాన పోలేదు. కేవలం అధికారులకు జెడ్ ప్లస్ కేటగిరి పర్యవేక్షణ అందిస్తూ కాలాన్ని అలా గడిపేస్తున్నారు. ఈతంగంపై నిత్యం ఆరోపణలు వినిపిస్తున్నా ఎలాంటి సిగ్గు విడుపు లేకుండా ప్రతినెల వారికి రూ.లక్షల వ్యయం చేస్తూ అధికార యంత్రాంగం చేతులు దులుపుకుంటున్నారు. ఈ వ్యవహారం అంతా మూడవ కంటికి తెలియకుండా నిత్యం దొంగతనాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది.

### టీవీ సంగతి దేవుడికి ఎరుక..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయానికి అత్యంత సమీపంలో భారీ మొత్తానికి సంబంధించిన టీవీని గుర్తుతెలియని దుండగులు తస్కరించారు. ఈ వ్యవహారం జరిగి దాదాపుగా రెండు నెలలు అయినా ఇప్పటివరకు దానికి సంబంధించిన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు ఎలాంటి విషయం బయటికి రాకుండా గుట్టుచప్పుడు కాకుండా మూసి పెట్టేశారు. అసలు ఆ టీవీ కథ ఏంటో ఎవరికీ అనుమానం రాకుండా మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేశారు. ఏమి జరుగుతున్నదో తెలియని పరిస్థితి నెలకొంది. యథేచ్ఛగా



దొంగతనాలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రజలపై రోగులపై నిత్యం విరుచుకు పడే వారు అధికమయ్యారే తప్ప ఇలా దొంగతనాలు జరుగుతుంటే మాత్రం ఎవ్వరు వాటి గురించి పట్టించుకోవడం లేదంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### దొంగతనాలకు అడ్డుకట్ట వేయరా..?

నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిధిలో నిత్యం దొంగతనాలు జరుగుతున్నా యథేచ్ఛగా చోరీలకు పాల్పడుతున్నా వీటిని అడ్డుకట్ట వేసే వారే లేరా అంటూ ప్రశ్నిస్తున్నారు. పెద్ద సంఖ్యలో చోరీ జరిగినప్పటికీ మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుని వాటి ఆధారంగా వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. దీంతో ఈ వ్యవహారంలో అంతా ప్రశ్నార్థకంగానే మారింది. అసలు సూత్రధారులు ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇప్పటికైనా వీటికి అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని రోగులు వారి సహాయకులు కోరుతున్నారు.

# చర్యలు శూన్యం...

▸▸ మొదటి పేజీ తరువాయి



గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు కూడా చేశారు. ఇంత వ్యవహారం నడిపినప్పటికీ సంబంధిత వారిపై నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇందులో అన్ని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని ఎలాంటి అనుమానం రాకుండా పెద్ద ఎత్తున భార్య నగదును చేతులు మార్చి ఎలాంటి అనుమానం రాకుండా వ్యవహారాన్ని చెక్కదిద్దారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. పొరుగు సేవలు కింద విధులు నిర్వహించే ఇద్దరు సిబ్బంది ఇష్టానుసారంగా దౌర్జన్యానికి దిగిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ఆ శాఖకు సంబంధించిన సిబ్బంది పెద్ద ఎత్తున ప్రశ్నిస్తున్నారు.
ఈ వ్యవహారం అసలు ఎక్కడ కూడా బహిర్గతం కాకుండా మూడవ కంటికి తెలియనీయకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించిన వారి పై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### వారిని రక్షించింది ఎవరు?

వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అనుమతుల మాటున వ్యాపారం పేరుతో భారీ మొత్తంలో నగదును డిమాండ్ చేసిన ఆ ముగ్గురు పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాపాడిన అధికారులు ఎవరు? ......... అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. వారిని కంటికి రెప్పలా కాపాడుతున్న ఆ అదృష్ట శక్తి ఎవరు అంటూ వారి శాఖకు సంబంధించిన అధికారులే సిబ్బంది ప్రస్తుతం ప్రశ్నిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎలాంటి చర్యలు ఉండవని అందుకు ఈ వ్యవహారం ఏ ప్రధాన నిదర్శనమని అంటున్నారు.
కేవలం విచారణ చేయిస్తామని ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్న వైనం ప్రతిరోజు మనం చూస్తున్న నిజం. ఇలాంటి వారి పట్ల ఎలాంటి చర్యలు ఉండవని వారు ఆడిందే ఆట పాడిందే పాటగా వారి కాలం మూడు కాయలు ఆరు పువ్వులుగా కొనసాగుతోందని పెద్ద ఎత్తున గుసగుసలాడుతున్నారు.

### నిబంధనలు విస్మరించిన చర్యలు శూన్యం

కనీసం వారు ఆ శాఖకు సంబంధించిన సిబ్బంది కాదు ఏకంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి అనుమతులు అందిస్తామంటూ యదేచ్ఛగా వ్యాపారానికి దిగగా వారిపై ఇప్పటివరకు చర్యలు శూన్యం అనే వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారుల కపట ప్రేమ ఏంటని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు ఆ శాఖకు సంబంధించి ఎలాంటి అవకాశం లేదా....... ఇలాంటి తరుణంలో తాము కూడా యదేచ్ఛగా వెళ్లి ఎక్కడైనా సరే దౌర్జన్యానికి దిగుతామంటూ ఆ శాఖకు సంబంధించిన అధికారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.
ఏముంది కనీసం వారికి ఎలాంటి నిబంధనలు కూడా వర్తించవనే మొండి ధైర్యంతో ఇలాంటి వ్యవహారానికి తెరలేపుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత వ్యవహారంపై గుట్టుచప్పుడు కాకుండా తొక్కి పట్టిన అధికారులు ఎవరంటూ ఆ శాఖకు సంబంధించిన అధికారులు పెద్ద ఎత్తున ప్రశ్నిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలు ప్రజలు ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలు త్వరలో మీ ముందుకు వస్తాయి.



# క్యాన్సర్‌పై భయం వీడి అవగాహన పెంచుకోవాలి

## మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ మేఘ స్వరూప్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ అంటే చాలామందికి భయం ఉంటుందని భయం విడనాడి అవగాహనతో ఏ విధమైన ఇబ్బంది ఉండదని మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ మేఘ స్వరూప్ అన్నారు. ఆదివారం అనంతపురంలోని రోటరీ పాఠశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల మరియు ప్రభుత్వ వైద్య కళాశాలలోని వైద్య బృందం చేత అనంతపురం నగరపాలక సంస్థ మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతపురం నగర పాలక డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డిలు ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక మేయర్ వసీం, నగర కమిషనర్ మేఘా స్వరూప్ లు మాట్లాడుతూ మహిళల కోసం ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి ఇన్నర్ వీల్ క్లబ్ బృందానికి అభినందనలు తెలిపారు. అనంతపురం నగరపాలక లో పనిచేస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, అవగాహన కార్యక్రమం నిర్వహించడం చాలా ఉపయోగకరం అని కొనియాడారు. క్యాన్సర్ అన్నది భయంకరమైన వ్యాధి అన్న అభిప్రాయం మనసులో నుండి చెరిపేయాలి అని హితవు పలికారు . ప్రారంభంలో గుర్తిస్తే నివారించుకోవడం చాలా సులభతరం అన్నారు. మహిళలు తరచూ కచ్చితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని అనుమానాన్ని నివృత్తి చేసుకోవాలి అని సూచించారు. మహిళల్లో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ ) తో ఇబ్బంది పడుతున్నారు. ప్రారంభ దశలోనే గుర్తించుకుంటే జీవితం సాఫీగా సాగుతుందని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రస్తుతం వైద్యరంగంలో ఎన్నో అధినాతనమైనటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు అందుబాటులో ఉండడంతో ఏ తరహా జబ్బులనైనా




సులభంగా నయం చేయడానికి అవకాశం ఏర్పడింది అన్నారు. అనంతపురంలో కూడా ప్రభుత్వ వైద్యశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉండడంతో అనుభవజ్ఞులైన వైద్యులతో సేవలు పొందడానికి ఎంతో అవకాశం ఉందని వైద్యుల సేవలను ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి తో పాటు ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, కార్పొరేటర్ అబూ సలేహా, కమల్ భూషణ్, సి డబ్ల్యూ సి మాజీ చైర్మన్ మేడా రామలక్ష్మి,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు పద్మ,కార్యదర్శి లక్ష్మి, డాక్టర్లు అరుణ, మనోరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వద్దకు

# ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ నివేదిక..

### కఠిన చర్యలు తీసుకుంటారా..? కంటి తుడుపుతో సరిపెడతారా...!!

### కరవు జిల్లాలో విద్య దోపిడీకి కళ్లెం పడేనా..?



మే 23వ తేదీ ప్రతిభ పాఠశాలలో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన పుస్తకాల గదిని పరిశీలిస్తున్న డివైఈవో శ్రీనివాసరావు

### విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలవుతుందని ఆశిద్దాం...

### ఫీజుల వేధింపులకు చెక్ పెట్టి.. విద్యార్థుల తల్లుల ఆక్రందనను.. తండ్రి ఆర్థిక వేదన తీరుతుందా...

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చర్యలపై సర్వత్ర ఆసక్తి...




జూన్ 21న పుస్తకాలు లేకుంటే తరగతులకు అనుమతించని కార్పొరేట్ విద్యాసంస్థల తీరుపట్ల నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనం.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కరవు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో విద్య పేరిట జరుగుతున్న దోపిడీకి తల్లిదండ్రులు విలవిల్లాడుతున్నారు. తమ పిల్లలకు మంచి విద్యను అందించాలన్న సంకల్పమే వారి ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేస్తోంది. అయితే.. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తే విద్యార్థుల తల్లిదండ్రులకు ఇలాంటి దుస్థితి ఉండదు. ఎందుకంటే... ఫీజులు చెల్లించేందుకు రెండు మూడు నాలుగు విడతల వారీగా అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఒకటి లేదా రెండు విడతల్లో పూర్తి ఫీజు చెల్లించాలని హుకుం జారీ చేయడం.. విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే సగానికి పైగా ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేయడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక మరో విషయం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలే తమ సంస్థ పేరిట ముద్రించిన పుస్తకాలను విక్రయించడం. ఈ విధంగా పాఠశాల తెరిచిన వెంటనే వేలకు వేలు పెట్టి ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేయడం విద్యార్థులు తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బందులు తీసుకొస్తోంది. గతంలో మాదిరి బుక్ స్టాల్స్ లో పుస్తకాలు కొనుక్కునే విధంగా చర్యలు ఉంటే తమ ఆర్థిక పరిస్థితులకు అనుకూలంగా విడతలవారీగా పిల్లలకు అవసరమైన పుస్తకాలను, స్టేషనరీని కొనుగోలు చేసే సౌలభ్యం ఉంటుంది కాబట్టి అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడదు. ఇక ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రెగ్యులేటరీ ఫీజులు కాకుండా అంతకు పదింతలు ఫీజులను వసూలు చేయడం, ఏ ఒక్క విద్యాసంస్థలు కూడా ఫీజుల పట్టిక ఏర్పాటు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇక అడ్మిషన్ పేరిట మరో పెద్ద కుంభకోణం సాగుతోంది. ఒక్క రూపాయి విలువచేసే జిరాక్స్ దరఖాస్తు ఫారాన్ని రూ. 500 నుంచి రూ. 5,000 వరకు వసూలు చేస్తున్నాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు. ఈ రుసుము నాన్ రిఫండబుల్, ఫీజులో అసలు జమ కాని మొత్తం. పై పెచ్చు విద్యా హక్కు చట్టంలో దరఖాస్తుకు డబ్బులు వసూలు చేసేందుకు అవకాశం లేనందున ఆడిట్ లో కూడా చూపని బ్లాక్ మనీ.

#### సమయానికి జరగని న్యాయం కూడా అన్యాయంతో సమానం

ఔను... కరవు జిల్లాలో వేలూసుకుపోయిన విద్య దోపిడీని అరికట్టి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్ సత్వర చర్యలు తీసుకోకుండా ఏమాత్రం జాప్యం చేసిన ఆ తర్వాత తీసుకున్న చర్యలు పెద్దగా ఫలితాన్ని ఇవ్వవన్నది మేధావుల అభిప్రాయం. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.. కఠిన చర్యలు తీసుకుంటారా..? కంటితోడుపు చర్యలతో సరిపెడతా రా..!! జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ విద్య హక్కు చట్టం పట్టిష్టంగా అమలయ్యేలా చేసి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దాస్టికానికి.. ఫీజుల వేధింపులకు చెక్ పెట్టి.. విద్యార్థుల తల్లుల అక్రందనను.. వారి తండ్రి ఆర్థిక వేదనను తీరుస్తారని




అడ్మిషన్ దరఖాస్తు రుసుముపై నేటి దినపత్రిక సూర్య మే 24న ప్రచురించిన కథనం..




అధిక ఫీజులపై మే 27న సూర్య దినపత్రికలో ప్రచురించిన కథనం

అన్ని ఆర్థిక సమస్యలు ఉంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎందుకు చదివించాలన్న ఉచిత సలహాలు ఇచ్చే సోకాల్డ్ మేధావులు కూడా లేకపోలేదు. తమ పిల్లలు ఏ పాఠశాలలో చదవాలన్నది విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధించిన నిర్ణయం. విద్యాహక్కు చట్టాన్ని సక్రమంగా అమలుపరిస్తే చాలు. ఫీజులు చెల్లించేందుకు, పుస్తకాలు కొనుగోలు చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా ఎలాంటి ఒత్తిళ్లకు అప్పులకు గురికాకుండా వారి పిల్లలని బాగా చదివించుకుంటారు. విద్యా హక్కు చట్టం సక్రమంగా అమలు అయితే చాలు. ఇప్పటికే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్య దోపిడీకి వ్యతిరేకంగా నేటి దినపత్రిక సూర్య తో పాటు పలు పత్రికలు కథనాలు ప్రచురించాయి. అన్ని విద్యార్థి సంఘాల నాయకులు ప్రైవేట్ కార్పొరేట్ దాస్టికానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిరసనలు తెలిపారు.

ఈ నేపథ్యంలోని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నియమించిన కమిటీల ద్వారా వచ్చిన నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపించినట్లు మేజర్ న్యూస్ కు తెలిపారు. మరి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి కఠిన చర్యలు తీసుకుంటారా.. కంటి తుడుపు చర్యలతో సరిపెడతారా..?



జూన్ 19వ తేదీన అనంత ఆల్ఫ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాల గదిని డివైఈవో శ్రీనివాసరావు..



జూన్ 12న అపార్ట్మెంట్లో స్కూల్ నడుపుతున్న భాష్యం పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి నాయకుల ఆందోళన

---



### వెంకన్న ఆశీస్సులతో ఏపీని రక్షించేందుకు

# చంద్రబాబు సీఎం అయ్యారు..

### చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నా.. అది దేవుడు నెరవేర్చాడు

#### జీవితంలో తనకు ఇది ఒక సంతోషకరమైన సంఘటన.. ఎమ్మెల్యే దగ్గుపాటి

#### కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి శ్రీవారి దర్శనం

#### 101కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న దగ్గుపాటి ఫ్యామిలీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని రక్షించేందుకే ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారు చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రిత, తనయుడు మనిహాస్ ఇతర కుటుంబ సభ్యులు మొత్తం కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. నేడు ఉదయం శ్రీవారిని దర్శించుకున్న అనంతరం 101 కొబ్బరకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు మా పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నానని.. అది ఆ దేవుడు నెరవేర్చారన్నారు. రాష్ట్రం ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా.. వెంకటేశ్వరస్వామి తమ మహిమ చూపిస్తారన్నారు. 2019 నుంచి రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరికీ తెలుసుని.. అందుకే స్వామి వారు తన మహిమ చూపించారన్నారు. ప్రజలు ఏకపక్షంగా తీర్పునిచ్చేలా చేశారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవడం కంటే.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భమే తనకు ఎక్కువ సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు.

---

## నిత్య "కళ్యాణి కనక" వైభోగం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### ఎక్కడ...ఎవరికి ఉపాధి కల్పనా ?

పదవ తరగతి పూర్తి చేసిన వారి నుండి మొదలు పట్టభద్రులు, మాస్టర్ డిగ్రీ పొందిన వారు ఇలా ఒక్కరేంటి ఎంతోమంది చదువు పూర్తయిన వెంటనే జిల్లా ఉపాధి కార్యాలయంలో తాను ఓ నిరుద్యోగిగా తన ఎన్రోల్మెంట్ చేసుకుంటున్నారు. అయితే సీనియారిటీని బట్టి అవకాశం ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాల్లో సీనియర్లకు అవకాశం రావాలి. అయితే అలా కాకుండా మన ఈ ఉపాధి కార్యాలయంలో రోస్టర్‌ను తొక్కిపెట్టి ఎందరికో జూనియర్లకు ఎన్రోల్మెంట్ చేసుకునేవారికి ఈ అమ్మ అవకాశం ఇచ్చిందని తెలిసింది. ఇదే కాదు సుమీ, ఇక్కడ మరో విషయం ఏమిటంటే ఈ అధికారిణి కొన్ని పనులు అంటూ బయటకు వెళ్లిన సమయంలో ఆమె బంధువులు ఆ స్థానంలో కూర్చొని కమాండ్ చేస్తున్నారని సమాచారం. వాటి వివరాలు కూడా 'మేజర్ న్యూస్' కు అత్యంత విశ్వసనీయ వర్గాలు అందిస్తున్నాయి. మరో సమగ్ర కథనంతో పాఠకుల ముందుకు మీ 'మేజర్ న్యూస్' అసలు ఉపాధి కల్పనా కార్యాలయంలో ఏం జరుగుతున్నదో స్పష్టంగా వివరించే ప్రయత్నం చేస్తుంది.

---

## ఏఎస్ఐ దేవదాస్ పదవీ విరమణ ...

### ఘన సన్మాన సభ...



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పోలీస్ స్టేషన్ లో ఈ నెల 30వ తేదీ ఆదివారం పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ దేవదాసుకుపోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్సై శివ ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం సిఐ ప్రవీణ్ కుమార్ఎస్ఐ శివ మాట్లాడుతూ పోలీస్ శాఖలో మచ్చలేని అధికారిగా విధులు నిర్వహిస్తూ వచ్చిన సమస్యలను సున్నితంగా పరిష్కరిస్తూ మంచి పేరు తెచ్చుకుని పదవీ విరమణ పొందుతున్నాడని అన్నారు అనంతరం పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ దేవదాస్ మాట్లాడుతూ బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో 13 నెలల గా విధులను నిర్వర్తిస్తూ ఈరోజు పదవి విరమణ పొందినందుకు చాలా బాధగా ఉందన్నారు పోలీస్ శాఖలో 34 సంవత్సరాలు గా పనిచేస్తూ 30వ తేదీ విరమణ పొందుతున్నానని స్టేషన్ లో బాధ్యతగా పనిచేస్తూ విధుల్లో కచ్చితంగా ఉంటూ పని చేసే వ్యక్తినని పోలీస్ స్టేషన్ కు వచ్చిన వ్యక్తిల తో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి పరిష్కార మార్గం చూపించానని తెలిపారు అనంతరం సీఐ, ఎస్ఐ ,పోలీస్ సిబ్బంది రాజకీయ నాయకులు ఏఎస్ఐ దేవదాస్ కు సతీమణి లలితమ్మకు పూలమాలవేసి శాలువా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాందాస్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, బాల నరసింహులు, మల్లికార్జున, షమీవుల్లా పోలీసులు నాగరాజు, ముక్కన్న, నాగభూషణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

తాడిపత్రి మేయర్ న్యూస్ : ప్రజలతో నిరంతరం సంప్రదింపులు జరిపి తన మనసులోని భావాలను వ్యక్తీకరించడానికి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెలలో ఆదివారం ఏర్పాటు చేసుకున్న వినూత్న కార్యక్రమం మాన్ కి బాత్. ఈ కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణం లోని 252 వ బూత్ లో ఆదివారం బిజెపి నాయకులు వీక్షించడం జరిగింది. 111వ ఎపిసోడ్ మాన్ కి బాత్ లో మోడీ మాట్లాడుతూ అమ్మ యొక్క ప్రాముఖ్యత పై ప్రతి పౌరుడు వారి తల్లితో కలసి కనీసం ఒక మొక్కను ఒక చెట్టును నాటడం వలన మన పర్యావరణం కు మేలు జరుగుతుంది. కావున ప్రతి పౌరుడు ఒక చెట్టు నాటవలసిందిగా మన దేశ ప్రియతమ నాయకుడు పిలుపునిచ్చారు.

స్వచ్ఛ భారత్ అభియాన్ , భారతదేశం యొక్క మార్స్ మిషన్ విజయం , నైపుణ్యాభివృద్ధి , వికలాంగ పిల్లల గురించి కూడా ఆయన చర్చించారు . దేశ పౌరులు తనకు రాసిన పలు లేఖలు, ఆలోచనలపై కూడా మోదీ చర్చించారు.

110 వ ఎపిసోడ్ 25 ఫిబ్రవరి 2024 అవ్యవసాయంలో మహిళలు, ప్రజల మొదటి ఓటు, వన్యప్రాణుల సంరక్షణ కోసం సాంకేతికతను ఉపయోగించడం, మొదటి జాతీయ సృష్టికర్తల అవార్డు మరియు సుస్థిరత వంటి అంశాలను ప్రధాని మోదీ కవర్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మన్ కీ బాత్ నాలుగు నెలల పాటు నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో 252 బూత్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నూలు జిల్లా ఇన్చార్జి అంకాల్ రెడ్డి , రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి , తాడపత్రి నియోజకవర్గ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి , బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ , లీగల్ సెల్ నాయకులు ఆదిశేష రెడ్డి, భీమలింగారెడ్డి ,చెన్నా రంగనాయకులు , అనంత శివారెడ్డి , ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే..

**జిల్లాలో ఎస్పీ ఆదేశాలతో “ సివిల్ రైట్స్ డే “ నిర్వహణ**

**- చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ఎస్పీ గౌతమిసాలి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు “ సివిల్ రైట్స్ డే “ ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి సవితమ్మను కలిసిన కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్

పెనుకొండ, మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను వారి క్యాంపు కార్యాలయం నందు ఆదివారం కళ్యాణ్ దుర్గం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కురుబ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డీకే రామాంజనేయులు మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను సన్మానించి, రాజకీయాల గురించి చర్చించారు రామాంజనేయులు మంత్రికి విన్నవిస్తూ కష్టకాలంలో పార్టీకి వెంట నడిచామని కళ్యాణ్ దుర్గం లో కొత్త అభ్యర్థి అయిన మంచి మెజార్టీతో గెలిపించామని కావున పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అనేకమంది కురబసంఘం నాయకులు పాల్గొన్నారు.



## అరుణాచలంలో ఘనంగా ముగిసిన

# అరుణాచలేశ్వరుని అనుష్టానం





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : లిఅరుణాచలం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత సోమవారం నుండి ప్రారంభమైన అరుణాచలేశ్వరుని అనుష్టానం కార్యక్రమం ఘనంగా ముగిసింది.దాదాపు 63 మంది భక్తులు అనుష్టాన కార్యక్రమం లో పాల్గొని నామ జపం చేసారు. ప్రతి రోజు ఉదయం 5గం.ల నుండి 6 గం.ల వరకు గో పూజ కార్యక్రమం, 6 గం.ల నుండి 7.30 వరకు రుద్రాభిషేకం,ఉదయం 6గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు నిర్విరామంగా అరుణాచల శివ నామ జపం సాయంత్రం 6:30 నుండి 8గం.ల వరకు శివపురాణం, అరుణాచల మహత్యం ప్రవచనంతో పాటు ఒక లక్ష లికిత నామ జపం నిర్వహించారు.

ఈ కార్యక్రమం అరుణాచలం లోని వేద నగరి లో నిర్వహించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. తదుపరి అరుణాచలం లో జరిగేటువంటి కార్యక్రమ వివరముల కొరకు డా. విజయసాయి కుమార్, ప్రెసిడెంట్ సాయి ట్రస్ట్ ను నెంబర్ : 8712345520,9848345520 నందు సంప్రదించగలరు.

## ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలకు

# వ్యతిరేకంగా ఆందోళనలు..

**- ప్రజాస్వామికబద్ధంగానే ఎదుర్కుంటాం - మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉరవకొండలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ పెద్ద ఎత్తున “ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం” చేయాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కమిటీ తీర్మానించింది. ఆదివారం వైయస్సార్సీపి జిల్లా కేంద్ర ఆఫీసులో ఉరవకొండ నియోజకవర్గం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నర్సింహయ్య, వైయస్సార్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రమణ, వైయస్సార్ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సిపి వీరన్న, పాల్గొన్నారు. ఈ సమావేశానికి బెలుగుప్ప వైసీపీ కన్వీనర్ రామాంజనేయులు, ఉరవకొండ జడ్పిటిసి పార్వతమ్మ, అధ్యక్షత వహించారు. అన్ని మండలాల నుంచి జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ ల మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి అధికారం చేపట్టిన మరుక్షణం నుండే ఉరవకొండలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, తెలుగుదేశం



గూండాలు విచ్చల విడిగా దాడులు కొనసాగిస్తున్నారని, ప్రజలతో ఎన్నుకోబడిన ఉపసర్పంచ్, ఎంపీటీసీలను లక్ష్యం చేసుకుని మారణాయుధాలతో కొట్టి, గాయపరిచి, వారి ఇళ్లపై దాడులు చేస్తున్నారని, ఇండ్లు, ఊర్లు వదిలి వెళ్ళిపోవాలని, లేకుంటే చంపుతామని హుకుం జారీ చేస్తున్నారన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ సొంత గ్రామ పంచాయతీ పరిధిలో వై.రాంపురంలో టిడిపి కి ఓటు వేయలేదని దౌర్జన్యంగా పేదల నుంచి బాండ్లు రాయించుకుంటున్నారని, ఈ దుశ్చర్యలను ఆపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నేరస్తులను వదిలిపెట్టి, దెబ్బలు తిన్న వారి పైనే కేసులు పెడుతున్నారని, కొంతమంది ఇప్పటికే ఊర్లు వదిలి వెళ్ళిపోయిన కారణంగా కుటుంబ సభ్యులు ఆందోళన పడుతున్నారని, ఇలాంటి అప్రజాస్వామ్య విధానాలను ఇక సహించేది లేదని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ప్రతిఘటన తప్పదని, ఆ సందర్భంగా తలెత్తే శాంతి భద్రతల సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి హానిచేసిన దాఖలాలు లేవని, పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధి జరిగిందని, అయినా ప్రజలు నేడు ఇంత పెద్ద విజయాన్ని చేకూర్చి పెట్టి నారన్న ఇంగిత జ్ఞానం లేకుండా పేదలను టార్గెట్ చేసుకొని దాడులు చేయడం సరైనది కాదని, మాకు వీటిని ఎదురుకొనే శక్తి లేక కాదని ప్రజాస్వామ్యంలో హింసకు తావు ఉండకూడదన్న మా పార్టీ నిబంధనకు కట్టుబడి సహనాన్ని పాటిస్తుంటే, దానిని చేతగానితనంగా భావిస్తున్న వీరికి ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే బుద్ధి చెబుతామని, ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో అతి తొందరలో వందలాది మందితో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా వైసీపీ నాయకులు పాల్గొంటారని తీర్మానించారు.



# దర్జాగా కబ్జా!!



**-కొనుగోలు చేసింది ఒకచోట కాజేసింది మరోచోట**

**-వైసీపీ అధికారం మాటున ఏకంగా ఇంటి నిర్మాణం -కోర్టు పరిధిలో ఉన్న ఆ కౌన్సిలర్ లెక్కలేనితనం అధికారం మారడంతో ఎదురుతిరుగుతున్న బాధితులు**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** అధికారం తలకెక్కింది... ఆ ప్రజాప్రతినిధి పేరు చెప్పుకుని విర్రవీగిపోయారు. అందులోనూ ఆ వైసీపీ నాయకుడు ప్రతిపక్షాలను సైతం బెదిరించి తనకు ఎవరు పోటీ లేకుండా కౌన్సిలర్ అయ్యారు...దీంతో అధికారం మరింత మదమెక్కింది. కొనుగోలు చేసిన స్థలం ఎక్కడుందో ఆలోచించలేదు. తనకు నచ్చిన స్థలమే నాస్థలం అనుకున్నారేమో... ఓ వివాదాస్పద స్థలంలో ఏకంగా ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఆ స్థలం యజమాని ఎంత గగ్గోలు పెట్టిన వినిపించుకోలేని అధికార మధం అకౌన్సిలర్ది. అంతేకాదు ఆ స్థలం ఆయన రిజిస్ట్రేషన్ చేసుకోక మునుపు నుంచే ఇద్దరిమధ్య కోర్టులో వివాదం కొనసాగుతోంది. ఎంతో విలువైన స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం సాగించిన అవతల వ్యక్తులు ఎదురించలేని బలహీనులు. ప్రస్తుతం అధికారం మారడంతో బాదితులైన అసలు యజమాని దైర్యంగా ముందుకు రావడంతో ఆ వైసీపీ కౌన్సిలర్ గుట్టు రట్టు అవుతోంది. ఈ భూ దందా వ్యవహారం ధర్మవరం పట్టణంలోని బాలాజీనగర్ లో చోటు చేసుకుంది.

**అసలేం జరిగిందంటే..**

పట్టణానికి చెందిన నాగరాజుకుమార్ 494 సర్వేనెంబరులోని 22-72 ఎకరాల పైకి తనకున్న 4సెంట్ల స్థలంతోపాటు మరో ఆరుసెంట్ల స్థలాన్ని 1980 నవంబరు 3వతేదీన రంగన అశ్వర్థనారాయణ, రంగన అచ్చప్పలకు 4 సెంట్లస్థలాన్ని అమ్మేశారు. ఇందుకు గాను తూర్పున రస్తా ఉత్తరం రస్తా దక్షిణం చుక్కలూరి చిన్ననారాయణ, పడమర సిరిపి రామచంద్రప్పల స్థలాన్ని చెక్బంట్లను రిజిస్ట్రే షన్లో పొందుపరిచారు. అయితే 1989లో 494సర్వేనెంబరులోని 1.86 ఎకరాలపైకి 2 సెంట్ల స్థలాన్ని షేక్అల్లాబకాష్ బార్య నసీమబేగం నుంచి అమీరాబాషా ఉరప్ తాత కొనుగోలు చేశారు. ఈ స్థలానికి గాను తూర్పు, ఉత్తరం రోడ్డు, దక్షిణం సిరిపి మస్తానమ్మ. పడమర బళ్లారి శ్రీరాములు స్థలాన్ని చెకబంట్లుగా రాయించుకున్నారు. ఇదే స్థలాన్ని 2001లో అమీర్ బాషా, ఉరపస్ తాత నుంచి కొనుగోలు చేశారు. తిరిగి 2010 జూన్ 24న గడ్డం కొండన్న కుమారుడు గడ్డంరంగనాథ్ కొనుగోలు చేశారు. రంగన అశ్వర్థనారాయణ, రంగన అచ్చప్ప కొనుగోలు చేసిన స్థలానికి గడ్డం రంగనాథ్ కొనుగొలు స్థలాలమధ్య సర్వేనెంబరు ఒకటే ఉన్నప్పటికీ చెక్బంట్లు వేరువేరుగా ఉన్నట్టు రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారా తెలుస్తోం ది. దీంతో గడ్డం రంగనాథ్, రంగన అశ్వర్థనారాయణల మద్య స్థలం వివాదాస్పదంగా మారింది. అయితే ఆ ప్రాంతానికి చెందిన ఓ కౌన్సిలర్ 2023లో గడ్డం రంగనాధ్ను సంప్రదించి వివాదాస్పద స్థలాన్ని తక్కువ రేటుకే కొనుగోలు చేసి కోర్టులో పెండింగ్ ఉన్నప్పటికి రిజిస్ట్రేషనన భార్యచింతా సరస్వతి పేరిట రాయించుకున్నాడు. అంతటితో ఆగని ఆ కౌన్సిలర్ ఏకంగా ఆ 2సెంట్ల స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టి పెద్ద భవంతినే నిర్మించుకున్నాడు. ఆ కౌన్సిలర్కు వైసీపీ ప్రభుత్వ అండదండలు పుష్కలంగా ఉండటంతో యదేచ్ఛగా ఆ వివాదాస్పదస్థలాన్ని ఆక్రమించుకొని ఇళ్లను నిర్మిస్తున్న ఏమి చేయలేని పరిస్థితి ఆ బాదితుల్లో నెలకొంది.

**కోర్టు పరిదిలో ఉన్న లెక్కచేయని కౌన్సిలర్.....**

పట్టణంలోని బాలాజీ నగర్ లోని 494 సర్వేనెంబరులో 4 సెంట్ల స్థలానికి సంబంధించి రెండుకుటుంబాల మద్య వివాదం నెలకొంది. దీంతో 2021లోనే కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం కోర్టులో వ్యవహారం నడుస్తోంది.. అధికారం ఉంటే ఏదైనా జయించుకోవచ్చుకున్నారేమో అన్నంత పనిచేసి ఎదుట వ్యక్తికి కన్నీళ్లనే మిగిల్చారు. వీటి మాటున వాటిపక్కనే ఉన్న మరో 2 సెంట్లను మరొకరు రిజిస్టర్ చేయించుకుని వాటిని కబ్జా చేయడంతో రంగన అశ్వర్థనారాయణ, రంగన అచ్చప్పలు సర్వస్వం పోగొట్టుకుని నిట్టూర్పులు తప్పా ఏమీ చేయలేని పరిస్థితి వారిలో నెలకొంది. అధికారులైన స్పందించి సర్వే నిర్వహించి ఆ స్థలం ఎవరిదే నిగ్గుతేల్చితే అసలు యజమాని ఎవరో బయటపడే అవకాశం ఉందని ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు.

## ధర్మవరానికి నేడు మంత్రి సత్యకుమార్ రాక

**-పరిటాల శ్రీరామ్ తో కలిసి పింఛన్ పంపిణీలో పాల్గొననున్న మంత్రి**



**ధర్మవరం మేజర్ న్యూస్..** వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ లు సోమవారం ధర్మవరంకు రానున్నట్టు కూటమి నాయకులు ఆదివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. పరిటాల శ్రీరామ్ తో కలసి మంత్రి సత్తి కుమార్ యాదవ్ పింఛన్ పంపిణీ తో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొం టారన్నారు. సోమవారం ఉదయం బత్తలపల్లి మండలం వేల్పుమడుగు గ్రామంలో 9-30గంటలకు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం ధర్మవరం మండలంలో నాగలూరు గ్రామంలో 10గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొం టారన్నారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపాలిటీలో 10-45గంటలకు 35, 36వ వార్డుల్లో కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. 11గంటలకు6వ వార్డులో పించన్ పంపిణీ కార్యక్రమం అనంతరం అక్కడే చేనేతలతో ముఖాముఖీ కార్యక్రమం ఉంటుందన్నారు. 19వ వార్డులో ఎస్సీకాలనీలో ప్రజల సమస్యలనుఅడిగితెలుసుకుంటారనీ ఎన్ డి ఏ నాయకులు పేర్కొన్నారు. 11-15గంటలకు 7వ వార్డు శంకరాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమాలను ముగించుకుని 12గంటలకు శారదానగర్లోని ఎన్టీఏ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## యూపీ వర్కర్స్‌తో మా ఉపాధికి గండి

**-కార్పెంటర్స్ యూనియన్ బైక్ ర్యాలీ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో యూపీ వర్కర్స్ను తీసుకొచ్చి మా ఉ పాధికి గండికొడుతున్నారని కార్పెంటర్లు పేర్కొన్నారు. ఈ మేరకు ధర్మవరం పట్టణంలోని కార్పెంటర్లు ఆదివారం బారీగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ యర్రగుంటసర్కిల్ నుండి ప్రధాన వీధుల గుండా ఆర్టీసీబస్టాండ్, కాలేజ్, కళాజ్యోతి, ఎన్టీఆర్, గాంధీసర్కిల్ మీదుగా కదిరిగేటు, ఎన్డీఏ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా కార్పెంటర్లు మాట్లాడుతూ. తాము కార్పెంటర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే కరోనా తరువాత రంగం పూరీ బిగా కుదేలైందన్నారు. ఇలాంటి సమయంలో కొందరు వ్యక్తులు స్వార్థపూరిత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. యూపీ నుంచి కార్మికులను తీసుకొచ్చి తక్కువ రేట్లకు పనులు చేయిస్తున్నారన్నారు. దీంతోస్థానికంగా మా ఉపాదిని కోల్పోతున్నామన్నారు. ప్రతి ఒక్కరు అసోషియేషన్ నిబంధనలకు కట్టుబడి ఉం డాలన్నదే మా నినాధమన్నారు.

## ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

# బి నర్సింహులు పదవీ విరమణ సభ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



అనంతపురం స్థానిక కే ఎస్ ఆర్ ప్రభుత్వ బాలికల కళాశాల యందు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ అనంతపురం మాజీ శాసనసభ్యులు వెంకటరామ రెడ్డి మాజీ ఏడీసీసీ చైర్పర్సన్ కుమారి లిఖిత, జిల్లా ఉపాధ్య శాఖ అధికారి బి శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి వేణుగోపాల్, రఘురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్, ముఖ్య అతిథులుగా విచ్చేసి బి నర్సింహులు విద్య, ఉపాధ్యాయ సమస్యలపై దాదాపు మూడున్నర దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలు చేసి, ఉద్యమ నాయకుడిగా జిల్లా రాష్ట్రస్థాయి ఏపీటీఎఫ్ నాయకులుగా ఉమ్మడి సంఘాల ఉద్యమాలకు షాక్తో జాక్తో జేఏసీ ఉద్యమ నాయకుడుగా సమైక్యాంధ్ర ఉద్యమ నేతగా వేలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగులకు సమస్యల పోరాటానికి కృషిచేసి పరిష్కరించాలని ఇలాంటి నాయకులు చాలా ఆరుదని విద్యార్థి దశ నుండి అంచలంచలుగా ఎదిగారు అన్నారు. ప్రజాసంఘాలకు ఉద్యోగ సంఘాలకు ఎనలేని సేవలు అందించాలని వీరి సేవలు సమాజానికి సైతం ఎంతో అవసరమని కొనియాడారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వేలాది మంది ఉపాధ్యాయులు ఉద్యోగుల మధ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు సోదర ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా నాయకులు మండల విద్యాశాఖ అధికారుల సంఘాల నాయకులు పూర్వ విద్యార్థులు బంధుమిత్రులు దాదాపు 1000 మందికి పైగా పాల్గొని పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ సిరాజుద్దీన్ సబ్ కమిటీ సభ్యులు సత్యసాయి జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంక అశోక్ కుమార్, శ్రీనివాసులు చంద్ర ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు

సన్మాన కర్త నరసింహులు గారు మాట్లాడుతూ తనకు వినలేని గౌరవాన్ని తన ఇంటి పేరుగా మార్చుకునేంతగా ఏపీటీఎఫ్ సంఘం నాకు వన్నెతెచ్చిందని ఏ పి టి ఎఫ్ నాయకుడిగా వేలాది మంది ఉపాధ్యాయుల చేత గుర్తించబడటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని ఇంత మంది ఉద్యోగుల ఉపాధ్యాయుల మెప్పు పొందడం గర్వంగా ఉందని ఉపాధ్యాయ లోకం భావి సమాజానికి మరింత సేవలు అందించాలని ప్రతి ఉపాధ్యాయుడు సంఘంతో పాటు విద్యార్థులకు కూడా న్యాయం చేస్తూ సమాజంలో గౌరవ మర్యాదలు పొందాలని సందేశమించారు.

## అభివృద్ధి దిశలో ముత్యాలమ్మ దేవాలయం

**-40 లక్షల వ్యయంతో స్నానపు గదులు ప్రారంభించిన టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, ఏవో వెంకటేష్**



**రామగిరి మేజర్ న్యూస్ :** నసనకోటలో ప్రఖ్యాతిగాంచిన ముత్యా లమ్మ దేవాలయం అభివృద్ధి దిశలో దూసుకెళ్తోంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకుశ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవి రెసిడెన్షియల్ ట్రస్ట్ బెంగళూరు ఆధ్వర్యంలో ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు మహిళల ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని సుమారు 40 లక్షల వ్యయంతో నిర్మించిన 22 మరుగుదొడ్లు, స్నానాల గది మహిళలకు మరియు పురుషులకు ఆదివారం ప్రారంభించడం జరిగింది. రామగిరి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ నసనకోట ముత్యాలమ్మ ఆలయం అభివృద్ధి కొరకు కృషి చేసిన రెసిడెన్షియల్ ట్రస్ట్ బెంగళూరు వారిని అభినందించారు. అలాగే అభివృద్ధి కొరకు సహకరించిన వారిని శాలువాతో సత్కరించి సన్మానించారు. ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఏవో వెంకటేష్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పరందామయాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు హాజరై రిబ్బన్ కటింగ్ చేయడం జరిగినది. కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన శ్రీ ముత్యాలమ్మ దేవి బెంగళూరు రెసిడెన్షియల్ ట్రస్ట్ వారు అధ్యక్షులు సిటి మోహన్, ఉపాధ్యక్షులు నరసింహయ్య, ప్రధాన కార్యదర్శి కే లింగరాజు, జెంటి కార్యదర్శి చంద్రశేఖర కార్య దక్షులు అన్నప్ప సంచాలకరు కార్తీక్ ఖజా%శీ%చి నరసింహా ఆర్వో వేణుగోపాల్ అంజనేయులు మంజునాథ ఓబుళపతి ప్రకాష్ ఆటో నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు జి మధురాంబ ఆంగ్లం ఉపాధ్యాయులు జయరాములు హిందీ ఉపాధ్యాయులు హెచ్ హర్షద్ వలి లు పదవి విరమణ సందర్భంగా పాఠశాల లో విధులు నిర్వహిస్తున్నటువంటి బోధన బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదవి విరమణ చేసినటువంటి ఉపాధ్యాయులు వృత్తిపట్ల, సహచర ఉపాధ్యాయులతో కలిసి సాగించిన ప్రయాణం గురించి నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధారెడ్డి, పామిడి ముంతాజ్ అలీ, వెంకటరమణారెడ్డి, గంగాధర్, ఓబులరెడ్డి, మన్సూర్ భాష, చిన్నప్పయ్య, పలువురు పాల్గొన్నారు.

## కనిపించటం లేదని ఫిర్యాదు



నల్లచెరువు మేజర్ న్యూస్ : మండల కేంద్రముకి చెందిన దేవలంవర్ధి రెడ్డి ప్రియ శ్రీనివాసులు. 15 సంవత్సరాలు నిన్నటి నుండి కనుబడుట లేదు అని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్. ఐ లింగన్న తెలిపారు. నిన్నటి రోజు రాత్రి 08.30 సమయంలో అమ్మమ్మ ఇంటికీ వెళ్లి వస్తానని చెప్పి కనిపించకుండా పోయిందనీ సమాచారం తెలిస్తే 9490922418. 9440796853 లకు తెలియజేయాలని తెలిపారు

## ఒంటరి మహిళకు నిత్యవసరాల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ఒంటరి మహిళకు 2 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, ఒక బియ్యం ప్యాకెట్టు, 3 వేల నగదును ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి అందజేశారు. ఎస్కే యూనివర్సిటీ సమీపంలోని ఇటుకులపల్లి గ్రామంలో మీనా... ఆమె భర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఈమెకు ఇద్దరు ఆడపి ల్లలు, ఒక మగ పిల్లాడు ఉన్నారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు గమనించిన నిర్మల మురళి ఆదివారం ఆమెకు ఈ సహాయం అందించారు. ఈ సందర్భంగా నిర్మల మురళి మాట్లాడుతూ పేదలకు నిత్యసురభి ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. మీనా కుటుంబానికి ఒక బియ్యం ప్యాకెట్టు 26 రకాల వస్తువులతో పాటు మూడు వేల నగదు అందించామన్నారు. ఆపదలోనూ, అవసరంలో ఉన్నవారికి ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అశోక్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## అజాత శత్రువు ఆనందయ్య

### కార్యదర్శి వసుంధర

నల్లచెరువు మేజర్ న్యూస్ : అజాత శత్రువు. అందరినీ బాగ పలకరించే మంచి మనిషి ఈఓఆర్డి అనందయ్య అని సర్పంచ్ పంచరత్నమ్మ. కార్యదర్శులు వసుంధర. రమనప్పనాయుడు. గోపి. విజయ్... నాగేశ్వర్ రెడ్డి. గంగాధర్. షబ్బీర్. నరసింహులు. లు అన్నారు. నల్లచెరువు ఈఓఅర్డి అనందయ్య పదవీ విరమణ కార్యక్రమంలో విరు పాల్గొన్నారు. సాలవులు కప్పి. పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ సున్నిత మనస్తత్వంతో అందరినీ అప్యాయంగా పలకరిస్తూ స్నేహబావంగా



మెలుగుతూ పంచాయతీల అభివృద్ధికి కృషి చేశారని. వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలుతో ఉండా లిని ఆకాశిస్తునామని తెలిపారు. ఆర్. డబ్లు. యస్ విశ్వేశ్వర. కంప్యూటర్ సిబ్బంది, పలువురు కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## క్రికెట్‌లో కోచింగ్ క్యాంపు జట్టు ఘన విజయం



కదిరి మేజర్ న్యూస్ : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన క్రికెట్ పోటీలలో కోచింగ్ క్యాంప్ జట్టు, సాధన స్కూల్ జట్టు తలపడగా కోచింగ్ క్యాంప్ జట్టు ఘన విజయం సాధించినట్లు కోచ్ నజీర్ పేర్కొన్నారు. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న కోచింగ్ క్యాంపు జట్టు రూపక్ అర్ధ సెంచరీ (50), రెహాన్ (20) సహకారం అందించడంతో నిర్ణయిత 20 ఓవర్లలో 119 పరుగులు చేశారు. సాధన స్కూల్ జట్టు బౌలర్లు తేజేశ్వని, బన్నీ3 సునైన్, సంతోష్ చెరో 2 వికెట్లు సాధించారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన సాధన జట్టు సారధి సంతోష్ ఒంటరి పోరాటం ( 64) చేసిన మిగతా బాట్స్ మ్యానులు విఫలం కావడం తో 110 పరుగులకు అల్ అవుట్ అయ్యారు. నందు 4 హమ్మద్, నవదీప్ చెరో 3 వికెట్లు తీసి విజయం లో కీలక పాత్ర వహించారు. త్వరలో మరిన్ని స్కూల్స్ ని ఆహ్వానించి స్కూల్ టోర్నమెంట్ జరిపే ఆలోచన ఉన్నట్టు కోచ్, పీఈటీ సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు, వివిధ స్కూల్లో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పింఛన్ల పండుగ..

### - చెప్పిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్...
### - చరిత్రలో నిలిచిపోయే ముఖ్యమంత్రి చంద్రబాబు : చింతా శరత్ కుమార్ రెడ్డి



కదిరి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఏర్పడిన నూతన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని 65 లక్షల మంది పెన్షన్ దారులకు ఇంటి వద్దకే వెళ్లి 7 వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే మొదటి రాష్ట్రం గా నిలుస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సహచర బృందానికి బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి పత్రికా మూలకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000 రూపాయలు , మాట చెప్పిన నాటి నుండి పెంచిన వెయ్యి రూపాయలు మూడు నెలలు కు మూడు వేల రూపాయలు కలిపి ఏడు వేల రూపాయలు ఒకేసారి అవ్వ , తాతలకు వికలాంగులకు పెంచిన 3000 కలిపి 6000 రూపాయలు దేశంలోని ఏ ముఖ్యమంత్రి ఇంతవరకు చేయలేదని ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని దాన్ని ఆచరణలో నేడు స్వయంగా పెన్షనర్ల ఇంటికి వెళ్లి పంపిణీ చేపట్టడం రాష్ట్ర చరిత్ర నిలిచిపోతున్నారు అని అన్నారు. గత ప్రభుత్వం 1000 పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు కాలం పట్టిందని చంద్రబాబు నాయుడు కేవలం 15 రోజుల్లోనే 1000 రూపాయలు అవ్వ తాతలకు ,వికలాంగులకు 3000 రూపాయలు పెంచినారు అని దీన్ని బట్టి ప్రజల పట్ల ఎవరికి సామాజిక బాధ్యత ఉన్నదో అర్థమవుతుందని ఆయన తెలియజేశారు, ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం మీరు మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడానికి మీకు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

### పింఛన్ల పంపిణీలో
## పాల్గొనున్న ఎమ్మెల్యే
### - కన్వీనర్ రాజశేఖర్ బాబు



నల్లచెరువు మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లు 4వేలుకు పెంచుతూ ఇచ్చిన మాట ప్రకారం 3 వెలు కలిపి 7వెలు రూపాయలు పింఛను పంపిణీలో భాగంగా మండల కేంద్రంలోనీ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొంటారని. పార్టీ శ్రేణులు. కార్యకర్తలు. అబిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వినర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు

## అంతర్ జిల్లా సీనియర్ బాలుర హాకీ టోర్నీ విజేత తిరుపతి

ధర్మవరం మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఆదివారం నిర్వహించిన 14వ అంతర్ జిల్లాల సీనియర్ బాలుర హాకీ ఫైనల్ పోటీలలో తిరుపతిజిల్లాజట్టు విజేతగా నిలిచినట్టు హాకీ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంధనాథం సూర్యప్రకాశ్ తెలిపారు. ఫైనల్ పోటీల్లో తిరుపతి, సత్యసాయి జిల్లా జట్లు తలపడగా 4-1 గోల్స్ తేడాతో తిరుపతిజట్టు విన్నర్స్ నిలవగా సత్యసాయిజిల్లా జట్టు రన్నర్గా నిలిచింది. ఈ మేరకు ఆర్డీటీ స్పోర్స్ డైరెక్టర్ సాయికృష్ణ, హాకీ ఆంధ్రప్రదేశ్ సీఈఓ నిరంజన్రెడ్డి, అధ్యక్షుడు చాణుక్యరాజులు షీల్డు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. క్రీడల వల్ల ఎంతో మంది మంచిఉన్నతాస్థాయికి చేరుకున్నారన్నారు. ముఖ్యంగా హాకీక్రీడలో జాతీయసాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ ఆంధ్రప్రదేశ్ జిల్లా కోశాదికారి థామస్, జిల్లా జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, ఉపాధ్యక్షుడు గౌరీప్రసాద్, డైరెక్టర్లు అంజన్న, మారుతి, కిరణ్, అమునుద్దీన్, హాకీ కోచ్ హస్సేన్ పాల్గొన్నారు.



# నా విజయంలో ప్రతి కార్యకర్త శ్రమ ఉంది

- భారీ మెజార్టీ ఇచ్చి.. నాపై మరింత బాధ్యత పెంచారు
- ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తాను.. పరిటాల సునీత
- కనగానపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున విజయోత్సవం
- హాజరైన ఎంపీ పార్థసారథి.. అడుగడుగునా పూల వర్షంతో స్వాగతం

**రామగిరి మేజర్ న్యూస్ :** నా విజయంలో ప్రతి కార్యకర్త శ్రమ ఉందని.. మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ పరిమళ రామకృష్ణ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్విహించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత తొలిసారి పరిటాల సునీత కనగానపల్లికి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. ఎంపీ పార్థసారథి తో పాటు పరిటాల సునీత, సర్పంచ్ పరిమళ రామకృష్ణతో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి రావడం తో కనగానపల్లిలో సందడి వాతావరణం నెలకొంది. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్నిచ్చిన మిమ్మల్ని ఎప్పటికీ మరువలేమన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ మెజార్టీ ఇచ్చారని.. ఇది తన పై మరింత బాధ్యత పెంచిందన్నారు. కనగాన పల్లి మండలానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని స్పష్టం చేశారు. మీకు ఏ అవసరం వచ్చినా, ఏ కష్టం వచ్చినా.. నేనున్నానని మర్చిపోవద్దన్నారు. ఈ ప్రాంతానికి సాగునీటి కొరత లేకుండా చేస్తానన్నారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నా



విజయంలో రాప్తాడు నియోజకవర్గం కీలక భూమిక ఉందన్నారు. ఈ ప్రాంతానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## అభ్యర్థులు, రాజకీయ పార్టీలు
# ఎన్నికల వ్యయ ఖర్చుల అకౌంట్స్ సమర్పించాలి

- ఎన్నికల కమీషన్ నియమాలు, నిబంధనలను అనుసరించాలి
- పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్ :**
సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు వారి ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలని పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ పేర్కొన్నారు.ఆదివారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి), జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్, జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి రికార్డులను, రిజిస్టర్ లను, అకౌంట్ బుక్ లను డిఈఎంసికి సమర్పించాలన్నారు. జూలై మూడో తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ప్రతి ఒక్కరూ రిజిస్టరింగ్, రికార్డింగ్ ఎక్స్పెండిచర్ వివరాలను అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా యంత్రాంగం ఎన్నికలలో ఎంతో కష్టపడి పని చేశారని అభినందించారు. ఎన్నికలను సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మైంటైన్ చేసిన అకౌంట్స్ వివరాలు పూర్తిగా అందించాలన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు



రాందాస్ టి.కాలే మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన అనంతరం చేపట్టే అకౌంట్ రీ కన్సలేషన్ పై అభ్యర్థులు, రాజకీయ పార్టీలు అవగాహన కలిగి ఉన్నారన్నారు. రిజిస్టర్స్, బ్యాంక్ అకౌంట్స్ వివరాలు, స్టేట్మెంట్స్, అన్ని వివరాలను అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సమర్పించాలన్నారు.

**ఎన్నికల్లో వ్యయ పరిశీలకులు కీలకమైన పాత్ర పోషించారు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టానికి రావడం జరిగిందని, ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత 30వ రోజుల లోపల అభ్యర్థుల అకౌంట్స్ ఫైనలైజ్ కావాల్సి ఉందని, ఈ విషయమై అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. జూలై 11వ తేదీ లోపు ఎన్నికల కమీషన్ కు అందరు అభ్యర్థులు, రాజకీయ పార్టీల అకౌంట్స్ వివరాలు పంపించాల్సి ఉందన్నారు. జిల్లాలో వచ్చే 3వ తేదీలోపు తుది అకౌంట్ల వివరాలు ఫైనలైజ్ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు అభ్యర్థులు, ఏజెంట్లు చాలా బాగా సహాయ సహకారాలు అందించారన్నారు. వ్యయ పరిశీలకులు జిల్లాకు వచ్చి ఎన్నికలకు సంబంధించి సలహాలు, సూచనలు అందించారని, పరిశీలకులు అందరూ ఎన్నికల్లో చాలా కీలకమైన పాత్ర పోషించారని, వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల నియమావళి అనుసరించి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిఒ అరుణకుమారి, ఆర్డీవోలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులు రెడ్డి, తాడిపత్రి ఆర్ఓ శిరీష, టూరిజం ఆర్డీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు రైతు సేవా కేంద్రాలుగా మార్పు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చిందని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం వర్గాలు ఆదివారం తెలిపాయి. వీటితోపాటు ఆర్బికే ఛానల్ పేరును , పాడి పంటలు ఛానల్ గా, వైయస్సార్ రైతు భరోసా కేంద్ర మ్యాగజిన్ లను పాడిపంటలు మ్యాగజైన్లుగా పేరు మార్చినట్లు తెలిపాయి. అదేవిధంగాఅగ్రి అడ్వైజర్ బోర్డులను రద్దు చేయమని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపాయి.

## ఇండియా జట్టు చారిత్రాత్మక విజయం

- నగరంలో సంబరాలు జరుపుకున్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారత జట్టు టి20 వరల్డ్ కప్ విజేతగా నిలిచి చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించిందని నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తెలియజేశారు. శనివారం అర్ధరాత్రి నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో తన స్నేహితులతో కలిసి భారత జట్టు టి20 వరల్డ్ కప్ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. భారత త్రివర్ణ పతాకాన్ని చేత పట్టి భారత జట్టుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భారత జట్టు రెండవసారి విజయం సాధించడం పై ఆయన పెద్ద ఎత్తున సంబరాలలో మునిగితేలారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారత జట్టు అద్భుతంగా రాణించిందన్నారు. అసలు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ ఫీల్డింగ్లో కూడా భారత జట్టు తన అత్యంత ప్రతిఫలం చాటిందన్నారు.

